www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 13 ఏప్రిల్ 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

గోతులమయంగా మండపేట-ఏడిద రోడ్డు

ప్రజాశక్తి-మండపేట

మండపేట నుంచి ఏడిద మీదుగా దుళ్ల వయా రాజమహేంద్రవరం వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా ఈ రోడ్డు పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ రోడ్డు మరమ్మత్తుకు రూ.51 లక్షల నిధులు మంజూరు చేసింది. అయితే మరమ్మతు పనులు పూర్తికాకుండానే రోడ్డు మరలా ఏదో స్థితికి చేరుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.



ఏడిద - దుళ్ల రోడ్డు దుస్థితి

ముమ్మరంగా వరి కోతలు

- డీజిల్ పెరుగుదలతో అదనపు భారం
- ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండపేట మండలంలో ఈ రబీ సీజన్‌కు సంబంధించి 16587 ఎకరాల్లో ఎంటియు 1121 (సన్నాలు) ఎంటియు 3626 (బొండాలు) 4259 ఎకరాల్లో రైతులు పండించారు. ఈ సీజన్‌కు 63,446 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఎంటియు 1121 రకం 47,155 మెట్రిక్ టన్నులు ఎంటియు 3626 రకం 16,290 మెట్రిక్ టన్నులు. మండపేట పట్టణంలో ఒకటి, గ్రామీణ ప్రాంతాల్లో 23 ఆర్‌బికెలు, 6 సొసైటీలు ఉన్నాయి. అన్నింటిలోనూ ధాన్యం కొనుగోలుకు అధికారులు సిద్ధం చేశారు. ఐతే బొండాలు రకం ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావలసి వుందని అధికారులు చెబుతున్నారు.

పెట్రోల్, డీజిల్ రోజు రోజుకు పెరుగుతుండటంతో సామాన్య ప్రజలతో పాటు రైతులపైనా దీని ప్రభావం పడింది. గత ఏడాది ఒక ఎకరం వరి కోత చేసే కోయడానికి కోత మిషన్ కు రూ.2,000 రూపాయలు నుంచి రూ.2100 ఉండగా ఆయిల్ రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో రూ. 2500 నుంచి రూ.2600 పలుకుతుందని రైతులు అంటున్నారు. దీంతో తమపై అదనపు భారం పడిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దాన్యం కొనాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.




మండపేటలో యంత్రంతో వరి కోతలు



ధాన్యం ఆరబోసుకుంటున్న రైతులు (ఫైల్)

ఎకరానికి రూ.38 వేల ఖర్చు



వరి పంట చేతికి వచ్చే సమయానికి ఖర్చులు భారంగా మారాయి. మిల్లులకు ధాన్యం పంపిన తరువాత ఏదో వంకతో కోత విధిస్తుండటంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కడంలేదు. ఇప్పటికి కులాగారం వసూలు చేస్తున్నారు. ఎకరానికి సుమారుగా రూ.38వేల వరకు ఖర్చు అవు తోంది.

-నిమ్మలపూడి రామన్న చౌదరి, రైతు, మండపేట

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు



ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేశా. ప్రభుత్వం నిర్ణయించిన కామన్ రకం క్వింటాళ్లకు రూ.2040, ఏ గ్రేడు రకం క్వింటాళ్లకు రూ.2060 మద్దతు ధర మేరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తాము. ఇప్పటికి వరకు మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 200 ఎకరాల్లో కోతలు పూర్తి అయ్యాయి.

-ఏసుబాబు, మండల వ్యవసాయధికారి, మండపేట

జిల్లా ఎస్‌పిగా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్‌పిగా ఎస్. శ్రీధర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉండడానికి కృషి చేస్తానని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉందని శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి శ్రీధర్ ను పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. పలువురు పట్టణ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్‌పిగా పనిచేసిన సుధీర్ కుమార్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు.



ఎస్. శ్రీధర్, జిల్లా ఎస్‌పి

అయినవిల్లి విఘ్నేశ్వరుని దర్శించిన ఎస్‌పి శ్రీధర్

అయినవిల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.శ్రీధర్ బుధవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో యాత్రికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయనకు ముందుగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించారు. అనంతరం ఆయన స్వామి వారి చిత్రపటం బహూకరించారు. ఆయన వెంట సిఐ ప్రశాంత్ కుమార్, స్థానిక ఎస్‌ఐ ఎస్. నాగేశ్వరరావు, ఇఒ సతీష్ రాజు, ఛైర్మన్ నంబూరి వెంకటరమణ రాజు ఉన్నారు.

ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కాట్రేనికోన

తమ సమస్యలు పరిష్కరించాలని సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు యర్రంశెట్టి రామచంద్రరావు పిలుపునిచ్చారు. ఈనెల 17న అమలాపురంలో కలెక్టరేట్ వద్ద ఈ ధర్నాను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పిఎసిఎస్‌లలో 50 శాతం వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ, ఆర్‌బికెలను పిఎసిఎస్‌లలో విలీనం చేస్తూ 1964 చట్టానికి చేసిన సవరణను రద్దు చేయాలన్నారు. జిఒలు 36, 90 ప్రకారం వేతనాలు, ఇతర బెనిఫిట్లను వెంటనే అమలు చేయాలని, 2019 ఏప్రిల్ 1 నాటి వేతన సవరణ వెంటనే అమలు చేయాలని, ధాన్యం సేకరణలో ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరములకు ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలన్నారు. పిఎసిఎస్‌లకు ఇన్‌కమ్ ట్యాక్స్‌లో పూర్తిగా మినహాయింపు ఇవ్వాలన్నారు. టిడిఎస్‌లో ఉన్న ఇబ్బందులను తొలగించాలని, ఇప్పటికే బ్యాంకులు వసూలు చేసిన టిడిఎస్ మొత్తాలను తిరిగి సంఘాలకు జమ చేయాలన్నారు. సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రార్ 2022 జూన్ 1న ఇచ్చి ఆదేశాల మేరకు సంఘాల షేరు ధనంపై 6శాతం డివిడెండ్ లేదా వడ్డీ తక్షణమే చెల్లించాలని, 2010-13 సంవత్సరముల మధ్య కాలంలో రైతులకు ఇచ్చిన 6శాతం, 4శాతం వడ్డీ రాయితీని ఇప్పుడు సహకార సంఘాల పేర కొన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు అప్పుగా రాయడం చట్టబద్ధత కాదన్నారు. ఈ ప్రక్రియను బ్యాంకులు వెంటనే ఉపసంహరించుకొని తిరిగి ఎంట్రీలు పాస్ చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు, సమస్యల పరిష్కారానికి ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. దీని విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు వై.రామచంద్రరావు, పెంకె సత్యనారాయణ, మట్టపర్తి జయరాం, కె.సత్తిబాబు కోరారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం

అగ్రవర్ణాల మహిళలకు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఇ బి సి నేస్తం పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి వర్చువల్ విధా నంలో రెండో విడత ఇబిసి నేస్తం నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన మహిళలు సుస్థిర జీవనోపాధుల పొంది జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా ప్రవేశపెట్టిన మరో పథకమే ఇబిసి నేస్తమన్నారు. ఈ నిధులతో చిన్న తరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుని వారి కాళ్ళ మీద వారు నిలబడాలనేదే ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. ఆర్థికంగా వెనుకబడినవారిలో 45-60 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు ఈ పథకం ద్వారా ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం పొందడం జరుగుతుందన్నారు. ఈ రెండో విడత నిధుల విడుదల సంబంధిం చిన కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి బటన్ నొక్కి నేరుగా మహిళల ఖాతాల్లో డిబిటి విధానంలో జమ చేశారన్నారు. ఈ పథకం కింద ఒక్కో మహిళకు ఏటా రూ.15 వేల చొప్పున మూడేళ్లపాటు రూ.45 వేలు అందిస్తారని, జిల్లాలోని రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమల తోపాటు ఇతర ఒసి సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక సాయం పొందు తున్నారన్నారు. డాక్టర్ బిఆర్‌జఅంబేద్కర్ కాలనీ జిల్లాలో రెండో విడతలో భాగంగా 12,818 మంది లబ్ధిదా రులకు రూ.19 కోట్ల 22 లక్షల 70 వేలు మేర లబ్ధిని పొందారన్నారు. కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు, రాష్ట్ర దశ్యకళల అకాడమీ ఛైర్మన్ కె.సత్య శైలజ, డిఆర్‌ఒ సిహెచ్ సత్తిబాబు, బిసి సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వర్లు, బిసి కార్పొరేషన్ ప్రతినిధి జి. ఫణీంద్ర కుమాం, పాల్గొన్నారు.



నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్ తదితరులు

14న మద్యం షాపులు మూసివేయాలని వినతి

ప్రజాశక్తి - అమలాపురం

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో మద్యం షాపులు మూసివేయాలని కోరుతూ బుధవారం దళిత ప్రజాసంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా ను కలిసి వినతిపత్రం అందించారు. దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసి మహనీయులైన జాతీయ నాయకుల జయంతి రోజున మద్యం షాపులు మూసివేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్యవేదిక ఛైర్మన్ డి.బి.లోక్, కన్వీనర్ జంగా బాబురావు, పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులు మూసి వేయాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీను అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మహనీయుని జయంతి రోజున మద్యం అమ్మ కాలనుఆపి గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.



భోజనాలుఅందజేస్తున్న వెంకటేశ్వరరావు

60 మంది వికలాంగులకు భోజనాల ఏర్పాటు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

చిందాడగురువు ఎంపిటిసి సభ్యుడు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతుల ఆర్థిక సాయంతో 60 మంది వికలాంగులకు భోజనాలు ఏర్పాటు చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వయోవద్ధుల, వికలాంగులకు మంజూరైన మూడు చక్రాల వాహనములు రిజిస్ట్రేషన్ ఆన్లైన్ లోపం వల్ల ఆలస్యం అయింది. ఇంతలో ఈ ఎండలో వాళ్లు ఇంటికి వెళ్లలేక మళ్లీ అక్కడికి తిరిగి రాలేక ఆకలితో అలమటిస్తూ అక్కడే ఉండిపోయారు. ఈ విషయం వికలాంగ నాయకుల ద్వారా తెలుసుకున్న చిందాడగరువు ఎంపిటిసి సభ్యుడు మోటూరి కనకదుర్గ, వెంకటేశ్వరరావు దంపతులు వారి ఆర్థిక సాయంతో డిఆర్‌ఒ సమక్షంలో 60 మంది వికలాంగులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోటూరి దంపతులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల సంక్షేమ అధికారులు, వికలాంగ నాయకులు బొంతు శ్రీను, కాశి వెంకటరమణ, పలివెల రాజు, కాకర రాజేశ్వరి, ముమ్మిడివరపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన మండలంలో పలు అభివృద్ధి పనులకు ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. సిఎస్‌ఆర్ నిధులు రూ.30 లక్షలతో గెద్దనాపల్లి శివారు బక్కివారిపేటలో నిర్మించే సిసి రోడ్డుకు, అలాగే మరో రూ.30 లక్షలతో గెద్దనాపల్లిలో నిర్మించే సొసైటీ బిల్డింగ్‌కు, రూ.10 లక్షలతో దొంతుకుర్రు పంచాయతీలో నిర్మించే సిసి రోడ్డు పనులకు శకుస్థాపన చేశారు. అలాగే రూ.25 లక్షలతో కందికుప్ప పంచాయతీలోని గాజింగితిప్పలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, రూ.25 లక్షలతో పల్లంకుర్రు శివారు లైన్ పేటలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ పొన్నాడ మాట్లాడుతూ శివారు ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు డెల్టా ఛైర్మన్ యేడిద చక్రపాణిరావు, ఎంపిపి పాలేపు లక్ష్మిధర్మారావు, వైస్ ఎంపిపిలు యేడిది అరుణసుబ్బారావు, సానబొయిన నాగేశ్వరరావు, మండల కన్వీనర్ నల్ల నరసింహమూర్తి, సర్పంచులు సిహెచ్.వెంకటలక్ష్మి అప్పారావు, గెద్దాడి ఈశ్వరి వెంకటేశ్వర రావు, నాతి అలివేణి, ఆర్‌బికె ఛైర్మన్ నాతి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కాశి హనుమంతరావు, సొసైటీ అధ్యక్షులు జగడం బాలయోగి, పాలెపు ధర్మారావు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ముమ్మిడివరం ఎంఎల్‌ఎ సతీష్‌కుమార్

'రెడ్‌క్రాస్' అభివృద్ధిలో సభ్యుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-అమలాపురం

రెడ్ క్రాస్ సొసైటీ కి అభివృద్ధికి, అవస రమైన ఆర్థిక వనరులను అందిం చడంలో సభ్యులు కీలకమైన పాత్ర పోషించాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశపు హాల్ నందు జిల్లాస్థాయి రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సమావేశం డిఆర్‌ఒ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వాతావరణ మార్పులు ప్రభావాలను అరికట్టడంలో వాయు కాలుష్య స్థాయిని తగ్గించే చర్యలపై యువ తకు విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని సూచించారు. 2023 మార్చి 31 వరకు చేపట్టిన కార్యక్ర మాలను సభ్యులతో చర్చించి ఆమోదించారు. వచ్చే ఏడాది జూనియర్, యూత్ రెడ్ క్రాస్ విభాగాలు బలో పేతం చేయాలని కమిటీ సభ్యులు జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు. స్థానిక జిల్లా రెడ్ క్రాస్ భవన విష యంపై జిల్లా కలెక్టర్‌తో చర్చిం చాలని కమిటీ సభ్యులు నిర్ణయిం చారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఉన్న రెడ్ క్రాస్ స్థలంలో త్వరలో రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కమిటీ సభ్య లు నిర్ణయించారు.

సభ్యత్వ నమోదు వేగవంతం

జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పిఎస్.శర్మ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి రెడ్ క్రాస్ సొసైటీలకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పీవీ రాజు, మేనేజింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మూలస్థానం మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి - ఆలమూరు



మూలస్థానం మాజీ సర్పంచ్ సలాది వెంకట్రావు(వెంకన్న) (76) బుధవారం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాసు తదితరులు వెంకన్న పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకట్రావు కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

మూడు కోవిడ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలో మూడు కోవిడ్ పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు పల్లంకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ స్వాతి పేర్కొన్నారు. తీరప్రాంత మత్స్యకార గ్రామమైన బలుసుతిప్పలో ఈ మూడు కేసులు నిర్ధారణ అయినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు నమోదు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. గ్రామాల్లో అనుమానితులు ఎవరైనా ఉంటే స్థానిక పిహెచ్‌సిలో కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు.

ఫూలే విగ్రహం తొలగింపు ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వెదురుమూడిలో జ్యోతిరావ్ ఫూలే విగ్రహం తొలగింపు ప్రాంతాన్ని ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఆయన అక్కడ పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. బిసిలపై అన్యాయంగా పెట్టిన పోలీసు కేసుల పట్ల తాను బాధితులకు అండగా, ఉంటానని భరోసా ఇచ్చారు. ఎంఎల్‌ఎ వెంట డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు ముత్యాల వెంకటరావు, తదితరులు ఉన్నారు. పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్న వెదురుమూడికి చెందిన బిసిలపై పోలీసులు కేసును నమోదు చేయడాన్ని శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఖండించారు. వెదురుమూడి ఘటనా స్థలాన్ని ఆయన బిసి సంఘ నాయ కులతో కలిసి బుధవారం సందర్శించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొలగించిన పూలే విగ్రహాన్ని త్వరితగతిన పునరుద్ధరిం చాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ సాధికారక టిడిపి కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా విద్యాకానుక

ప్రజాశక్తి-మండపేట

ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా జగనన్న విద్యా కానుక అందించాలని విద్యాశాఖ రాష్ట్ర అబ్జర్వర్ నిరంజన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 4వ విడత జగనన్న విద్యా కానుక పంపిణీపై అవగాహన కార్యక్రమం ఎంఇఒ నాయుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గత మూడు విడతలలో తలెత్తిన ఇబ్బందులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అబ్జర్వర్ కుమార్ మాట్లాడుతూ మండలానికి ఒక విద్యా కానుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేవామన్నారు. క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తారన్నారు. క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు విడతల్లో జగనన్న విద్యా కానుక కిట్లు పరిశీలన చేస్తారన్నారు. మే నెల నాటికి జగనన్నకిట్లు స్టాక్ పాయింట్ అందిస్తామన్నారు. తొలుత స్థానిక గౌతమి స్కూల్లోని స్టాక్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ పి.శాలెంరాజు, కపిలేశ్వరపురం ఎంఇఒ తాతారావు, సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఎంఎమ్ఒ బి.రాంబాబు, మండపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల ఆర్‌పిలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** పాఠశాలలు తెరిచే నాటికి జగనన్న విద్యా కానుక కిట్లు పాఠశాలలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్లానింగ్ కో ఆర్డినేటర్ నిరంజన్ కుమార్ అన్నారు. అంగర జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 2023 -24 సంవత్సరానికి గాను విద్యా కానుక కిట్లు అందజేసేందు కు ఏర్పాటు చేసిన ప్రదేశాన్ని బుధవారం ఆయన సందర్శించారు. జగనన్న విద్యా కానుక కు సంబంధించి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన నిరంజన్ కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో మండల కమిటీ, మండల టీమ్స్ ఏర్పాటు చేసుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

'బిసి కుల గణన' కమిటీ ఏర్పాటుపై హర్షం


ప్రజాశక్తి-రాజోలు

బిసి కుల గణన అంశంపై త్వరలో బిసి కుల గణన అధ్యయన కమిటీ వేయటానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర బిసి నేత, రాష్ట్ర నెడ్ కాప్ డైరక్టర్ పాటి శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సఖినేటిపల్లి లో తన కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటికే బిసి కుల గణన పై ఎపి అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిందన్నారు. బిహార్, పంజాబ్, ఒడిశా రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన విధంగా కమిటీ నివేదిక తో మార్గదర్శకాలు రూపకల్పన చేస్తున్న ఎపి ప్రభుత్వానికి, సిఎం జగన్ బిసి సంఘాలు, బిసిల తరపున కత్జతలు తెలుపుతున్నామన్నారు.



పాటి శివకుమార్

కార్టూన్ 'నిజం'



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లాలో బుధవారం పలుచోట్ల గడప..గడపకూ మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించారు.

అయినవిల్లి నేదునూరు గ్రామంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమం 175 రోజుల పూర్తి అయిన సందర్భంగా నేదునూరు పంచాయతి సెంటర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు పూలమాల వేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ, పార్టీ నాయకులు గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ వేటుకూరి వెంకటరాజు, తొత్తరముడి సర్పంచ్ వార జయ సావిత్రి, విలస సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్, జెసిఎస్ కన్వీనర్ పులిదిండి ప్రభాకర్, నాయకులు గుత్తుల శ్రీనివాసరావు, మట్టపర్తి పండు తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కాట్రేనికోన సచివాలయం టు పరిధిలోని లచ్చిరాజు చెరువు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల నరసింహమూర్తి సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, వైస్ ఎంపిపి సాన బోయిన నాగేశ్వరరావు, సంసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** సంక్షేమ పథకాలు అర్హులందరికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్ పి టి సి సభ్యులు అన్నారు. బుధవారం పాతఇంజరం -ఎదుర్లంక గ్రామాల్లో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. జగనన్నే మా నమ్మకం స్టిక్కర్ల ప్రతి ఇంటికి అంటించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మోర్త రాఘవులు, కొండేపూడి కృపావర ప్రసాద్, పేరాబత్తుల కొండయ్య, కాశి రాంజీచ చప్పిడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




నేదునూరులో కేక్ కట్ చేస్తున్న పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు

కేశవరం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మండపేట

కేశవరం గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. బుధవారం గ్రామంలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంపిపి ఉండమట్ల వాసు, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్న బాబు, కర్రి పాపారాయుడులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం కేశవరం గ్రామంలో డ్వాక్రా సంఘాల మహిళలకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్‌పర్సన్ ఉండమట్ల గంగరాజు, ఎంపిటిసి సభ్యుడు అన్నందేవుల కృష్ణారావు, తులసి నారాయణ, మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, ఏపిఎం రవిరాజా, సీసీ దేవుడు, దుర్గాదేవి, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆసరా చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌సి తోట

21న బిసి సంఘ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మైనార్టి బిసి సంఘం ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 21న జరిగే నిర్వహించనున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నియోజక వర్గ అధ్యక్షులు యాట్ల నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. కె.గంగవరం మండలం లోని పేకేరు, మసకపల్లి, బ్రహ్మాపురి, దంగేరు, వాసాలరేవు, కోటిపల్లి, గంగవరం, కుందూరు తదితర గ్రామాల్లో మైనార్టి బిసి సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి సంబ ంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మీయ కలయిక సమావేశం ద్రాక్షారామలో ఏర్పాటుచేశామన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం శివారు మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొమటికుంటకు చెందిన పొనుగుమాటి నాగేంద్ర డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం గోపాలపురం వచ్చి పనులు ముగించుకుని అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో బైకుపై ఇంటికి బయలు దేరాడు. గోపాలపురం శివారుకు వచ్చే సరికి టాటాఏస్ వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగేంద్ర(29) అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై ఎస్‌ఐ కె.రామకృష్ణ కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కాలువలో యువకుని గల్లంతు


ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సరదాగా స్నేహితులతో కలిసి కాలువలో ఈతకు వెళ్లిన యువకుడు ప్రమాద వశాత్తు గల్లంతయ్యాడు. ఈ ఘటన చివటం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్నేహితులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు నల్లజర్ల మండలానికి చెందిన మండపాటి జాన్ ఆశిష్ ఇటీవలే తణుకు వెళ్లాడు. బుధవారం స్నేహితులతో కలిసి గోస్తని నదిలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొడుతున్న వారితో పాటు ఆశిష్ కాలువలోకి దూకి గల్లంతయ్యాడు. స్నేహితుల సమాచారం మేరకు చివటం విఆర్ఒ ఎ.రాజశేఖర్, మహిళా పోలీస్ కె.మేరీకుమారి, ఉండ్రాజవరం పోలీసులు, తణుకు ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

పిల్లల కిడ్నాప్ వదంతులు నమ్మొద్దు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం శివారు మందులు కాలనీలో ఇద్దరు పిల్లలు కిడ్నాప్ గురయ్యారని, ఏడుగురు పిల్లలు తీసుకుపోయే గ్యాంగ్ ఏలేశ్వరంలో తిరుగుతోందని మంగళవారం సాయంత్రం పుకార్లు రావడంతో పిల్లల తల్లి, తండ్రులు భయాందోళనకు గురయ్యారు. మందులు పేటలో ఆడుకుంటున్న పాపను ఒక మతిస్థిమితం లేని వ్యక్తి ఎత్తుకోవడానికి ప్రయత్నించడంతో ఆ ప్రాంతవాసులు అతనిని దేహశుద్ధి చేసి స్తంభానికి కట్టేశారు. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ మేరకు ఏలేశ్వరం ఎస్‌ఐ జి సతీష్ మాట్లాడుతూ మందులు కాలనీ నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అతను మండపేట మండలం ఆర్తమూరు గ్రామానికి చెందిన కండే పెద్దగా గుర్తించామన్నారు. అతని కుటుంబ సభ్యులను రప్పించి విచారించగా, అతనికి పది సంవత్సరాల క్రితం వాహమైందని ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారన్నారు. భార్య భర్తలు మధ్య వివాదంతో మూడు సంవత్సరాల క్రితం విడిపోయారని, అప్పటినుంచి పెద్ద మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడన్నారు. తనకు పెళ్లి చేయాలని కనిపించిన వారిని అందరిని అడుగుతాడని తెలిపారు. పిల్లని కిడ్నాప్ ఎందుకు చేశావ్ అని అడగ్గా పిల్ల పడిపోతుంటే పట్టుకున్నానని సమాధానం ఇచ్చాడు అని చెప్పారు. ఇటువంటి వాదంతులను ఎవరు నమ్మొద్దని అనుమానం ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని ఎస్‌ఐ కోరారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎంపిపి దొరబాబు

బాటసారుల దాహార్తి తీర్చండి

ప్రజాశక్తి - గండేపల్లి

రోజు రోజు కి పెరుగుతున్న ఎండ తీవ్రతకు దారిని పోయే బాటసారులకు తాగునీరు అందించడమే ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపిపి చలగల దొరబాబు అన్నారు. బుధవారం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కన దొమ్మ వెంకటరాజు జ్ఞాపకార్థంతో వారి కుమారుడు ఉప సర్పంచ్ దొమ్మాశీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల అధ్యక్షులు చెలగల దొరబాబు ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు, గ్రామ నాయకులు, హెచ్ఎం సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సమాజానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సి.హెచ్.సి. డైరెక్టర్ బిళ్లకుర్తి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో చిట్టూరి కృష్ణ లయన్స్, ఆర్య జననీ ట్రస్ట్ ద్వారా ప్రతి బుధ వారం గర్భిణులకు అందించే ఉచిత భోజన సదుపాయ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ సతీష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఫర్ ఏ చేంజ్ సహకారంతో సమకూర్చిన గర్భిణులకు డెలివరీ సమయంలో ఉపయోగపడే కానెల్స్‌ను ఎంఎల్ఎ పొన్నాడ ఆసుపత్రి గైనకాలజిస్ట్ స్రవంతికి అందించారు. అనంతరం సి.హెచ్.సి.లో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎంఎల్ఎ పొన్నాడ సందర్శించి నిర్వాహకులను అభినం దించారు. కార్యక్రమంలో పొన్నాడ భైరవమూర్తి, ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నారాయణ, దున్న జనార్ధన రావు, చిట్టూరి కష్ణ కుటుంబ సభ్యులు, సి.హెచ్.సి. డాక్టర్ శిరీష, అద్దంకి లక్ష్మీ నారాయణ, లయన్స్ క్లబ్ నాయకులు వేలూరి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు మానుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

పారిశుధ్య కార్మికులపై అవగాహన లేని సచివాలయం కార్యదర్శుల వేధింపులు ఆపాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘం సామర్లకోట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ కరపత్ర ఆవిష్కరించి, ధర్నా నిర్వహించారు. తోకల ప్రసాద్ మాట్లాడుతూ . ఈ నెల 15న జరుగనున్న పారిశుధ్య కార్మికుల కాకినాడ జిల్లా ప్రథమ మహాసభకు మున్సిపల్ కార్మికులు, పురపాలక సంఘం, నగర పంచాయతీ, వాటర్ వర్క్స్, డేటా ఆపరేటర్స్, పార్కు, స్ట్రీట్ లైట్స్ రంగాలు కార్మికులందరూ తరలిరావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ది రెడ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

యానాం వార్తలు



సమావేశంలో కలెక్టర్ వల్లవన్, ఎమ్మెల్యే అశోక్, ఆర్ ఏ ఓ మునిస్వామి, మాజీ మంత్రి మల్లాడి, అధికారులు

కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ డ్రాఫ్ట్ పై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న కోస్టల్‌జోన్ మాహే,యానాం నాలుగు రీజియన్లలో వాతావరణ శాఖకు సంబంధించి సముద్రతీర ప్రాంతాలలో కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకై 2019 సీఆర్‌జెడ్ నిబంధనల మేరకు పుదుచ్చేరి ప్రభుత్వం కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (సిజెడ్ఎంపీ) ను తయారుచేస్తున్న నేపథ్యంలో కాలుష్య నియంత్రణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ నగర్ మున్సిపల్ కల్యాణ మండపంలో ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి అధ్యక్షతన బుధవారం సమావేశం ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్ హాజరయ్యారు. స్థానిక ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావులు పాల్గొని వారి అభిప్రాయాలను కలెక్టర్ వల్లవన్ కు వివరించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు వారి అభిప్రాయాలు తెలియజేసి వినతి పత్రాలు అందించారు. ముందుగా కాలుష్య నియంత్రణ కమిటీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తీర ప్రాంత ప్రజలకు జరిగే లాభనష్టాలపై అవగాహన కల్పించి ప్రజల అభిప్రాయాలను సేకరించారు.పూర్తిస్థాయిలో వారి అభిప్రాయాలను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కనకాల రామదాసు,విష్ణువర్ధన్‌రావు, మల్లాడి శామ్యూల్, నామాడి అప్పారావు, గిడ్ల చంద్రరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన

యానాం నియోజకవర్గంలో పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్ బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్‌ఏ గొల్లపల్లి శ్రీనివాస్, ఆర్ ఏ ఓ మునిస్వామితో కలిసి పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆయన సందర్శించారు.దానిలో భాగంగా మున్సిపాలిటీ, ప్రభుత్వ ఆసుపత్రి, సుభాష్ చంద్రబోస్ ఐటిఐ కళాశాల, కనకాల పేట నూతన ఇండోర్ స్టేడియం,సబ్ స్టేషన్ వద్ద డంపింగ్ యార్డ్ ప్రదేశాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి పురస్కరించుకుని ఈరోజు ఉదయం 9 గంటల నుండి స్థానిక ప్రభుత్వ ఎస్ టి పి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు. రక్తం లేక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని వారిలో కొందరినైనా మనం కాపాడుకుందాం అని యానాం పరిసర ప్రాంత యువతి యువకులు పాల్గొని రక్త దానం చెయ్యాలని అయన కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో టిప్పర్ దగ్ధం

యానాం గోపాల్ నగర్ రోడ్డులో బుధవారం టిప్పర్ (లారీ) డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యుత్ తీగలను గమనించకుండా ఎర్ర గ్రావెల్ అన్లోడ్ చేస్తూ పైన ఉన్న హెచ్‌డి వైర్లు లారీ బాడీకి తగలడంతో పెద్ద మంటలు ఏర్పడి లారీ టైర్లు,వైరింగ్ పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. లారీ నుండి డ్రైవర్ తప్పించుకోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. సుమారు మూడు లక్షల నష్టం ఉంటుందని అంచనా వేశారు. అయితే దీనిపై ఇంకా కేసు నమోదు కాలేదు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి

ప్రజాశక్తి జగ్గంపేట

వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గంలోని మరింత బలపడటానికి ప్రతి ఒక్కరు మరింత కృషి చేయాలని రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా జగ్గంపేట పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. 2014 నుంచి నియోజకవర్గంలో ప్రజలు పార్టీ గెలవడానికి ఎంతో సహాయపడ్డా రన్నారు వచ్చే ఎన్నికల్లో కూడా వచ్చే ఎన్నికల్లో కూడా పార్టీ అత్యధిక మెజార్టీకి అన్ని స్థాయిల్లోని పార్టీ శ్రేణులు కలిసి పాటుపడాలన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎంఎల్ఎ చంటిబాబు తన వంతు కృషి చేస్తున్నారని ఆయనకు పార్టీలో మంచి పేరు ఉందని ఆయన అన్నారు. జగ్గంపేట ఎంపిపి అత్తులూరి నాగబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జగ్గంపేట జడ్‌పిటిసి బిందు మాధవి, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా ఆధ్వర్యంలో పలువురు వైసిపి పార్టీలోకి చేరడంతో వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

-రూ.2.15 కోట్ల నాడు నేడు నిధులతో పి.హెచ్.సి కి భూమి పూజ

గండేపల్లి మండలం సూరంపాలెంలో నాడు నేడు నిధులు రెండు కోట్ల పదిహేను లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబు, ఎంపి వంగా గీత, జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబులు మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి చల గళ్ళ దొరబాబు, వైస్ఎంపీపీ కుంచే రాజా, జడ్‌పిటిసి సభ్యులు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు సూరంపాలెం గ్రామ సర్పంచ్ మేడిశెట్టి గంగాభవాని ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఒమ్మి బిందుమాధవి రఘురాం,,వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

పెద్దాపురం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అధ్యక్షతన వైయస్ఆర్‌పీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా ప్రసంగించారు.సమావేశంలో జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు,వైస్ చైర్మన్ లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సూరంపాలెంలో పిహెచ్‌సి నిర్మాణానికి శంకుస్థాపనచేస్తున్న మిథున్‌రెడ్డి, మంత్రి రాజా, వైసిపి నాయకులు

ఎంఎస్ఎన్ ఛారిటీస్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ప్రాంగణంలో రూ.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రహదారిని ఎంపి వంగా గీత, కాకినాడ సిటి ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన సంస్థ ఛైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్ మాట్లాడుతూ రహదారిని నిర్మించడానికి సహకరించిన ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి మాట్లడుతూ విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ ఆశయ సాదనకు నిరంతరం సహకరిస్తానని తెలిపారు. ఈ సంవత్సరం డిసెంబర్ లోపు ఆట స్థలం పునరుద్ధరణకు కషి చేస్తామన్నారు. కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళ దీప్తి కుమార్, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, అసిస్టెంట్ కమిషనర్, ఇఇ పి.బాబూరావు, మాజీ డిప్యూటి మేయర్ చోడిపల్లి వెంకట సత్య ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. అమరేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. విజయకుమారి, హెచ్ఎం ఎంఎస్ సుబ్రహ్మణ్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి వి.ఎస్. సుబ్రమణ్యం చక్కటి వాఖ్యనం, బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకష్ణ పాటలు, విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

ప్రజలకు పభుత్వేతర సంస్థల సేవలు కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజలకు అందిస్తున్న సేవలలో ప్రభుత్వేతర సంస్థల (ఎన్‌జిఒ)పాత్ర చాలా కీలకమని కాకినాడ ఎంపివంగా గీత అన్నారు. బుధవారం స్థానిక విద్యుత్ నగర్‌లోని చల్లా కళ్యాణమండపంలో దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్, తోట సుబ్బారావు రూరల్ అభివద్ధి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపి గీత జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి చెవి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ సంస్థ (ఎన్ఎఫ్ఎల్) సమకూర్చిన వినికిడి యంత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన సభలో ఎంపి గీత మాట్లాడుతూ పలు ప్రభుత్వేర సంస్థలు సిఎస్ఆర్ నిధులను అందించి అనేక విధాలుగా అభివద్ధి పనుల్లో భాగస్వామాలవుతున్నట్లు గీత చెప్పారు. ఎన్ఎఫ్ఎల్ డిప్యూటి జిఎం సంజీవ రణదేవ్ మాట్లాడుతూ తాము కాశ్మీర్ నుండి అన్ని రాష్ట్రాల్లో సిఎస్ఆర్ నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో దీన్ దయాల్ ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ రేగుల రామాంజ నేయులు, తోట సుబ్బారావు రూరల్ అభివృద్ధి ట్రస్ట్ అధ్యక్షుడు తోట సర్వారాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూ సార పరీక్షలు అవసరం

- వ్యవసాయశాఖ జెడి విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పంటను వేసే ముందే మట్టి నమూనాను పరీక్షించుట ద్వారా ఆ నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకుని పంట వేసినప్పుడు తగ్గిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందించుటకు భూ సార పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం సామర్లకోట వ్యవసాయ విత్తనోత్పత్తి అనుసరణీయ క్షేత్రంలో జిల్లా పరిధిలో భూ సార పరీక్ష శిక్షణా వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వ్యవసాయాధికారులకు, ఎడిఎలకు, మండలానికి ఒక విఎఎలతో ప్రయోగాత్మక అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో నేల రకాలు, స్వభావం, సమస్యాత్మక భూముల మట్టి నమూనాలు సేకరిం పెద్ద ఆ నిర్వహణ వీటితో జతచేయు పత్రాలు, మట్టి నమూనాల సేకరణ, విశ్లేషణ అంశములపై శిక్షణ ఇచ్చారు. డాట్ శాస్త్రవేత్త బాలాజీ నాయక్, డిటిసి డిఆర్‌సి బివిఎస్ హరి, డిఆర్‌సి ఎడిఎ ఎ మాధవి, భూసార పరీక్షా కేంద్రం ఎవోలు, సామర్లకోట మండల వ్యవసాయా ధికారి ఇమ్మిడిశెట్టి సత్య, ఎఒలు, ఎడిఎలు, విఎఎలు హాజరయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి -కరప

మండలంలోని వివిధ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు టి. ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం పెద్దాపురప్పాడు, కొంగోడు ,పెనుగుదురు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులు, మెనూను పరిశీలించారు. పిల్లలను మానసికంగా సంసిద్ధత చేసి ఆటపాటలతో విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. మిషన్ వాత్సల్య గడువు తేదీ పొడిగిం చడానికి, అక్రమ రవాణా బాధిత మహిళలకు తమ భర్తల నుండి విడిపోయిన వారికి ఆధారాలు అడగకుండా చూడాలని కోరుతూ తమ కమిషన్ నుండి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీకి, సెంట్రల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్టు ఆమె తెలిపారు సిడిపిఓ జి వెంకట రవణమ్మ సూపర్వైజర్ కె.విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసరా లబ్ధిదారులకు బయోమెట్రిక్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం గౌరీ కోనేరు కాలనీలో బుధవారం మెప్మా సిఎంఎం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో 14 డ్వాక్రా గ్రూపులకు చెందిన 140 మంది మహిళలకు జగనన్న ఆసరా బయోమెట్రిక్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయోమెట్రిక్ పూర్తయితేనే ఆసరా చెక్కులు ఎకౌంట్లో నమోదవుతాయన్నారు కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీదేవి, రిసోర్స్ పర్సన్ పల్లంకుర్తి నాగమణి పాల్గొన్నారు.

వినికిడి పరికరాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో వినికిడి లోపం ఉన్న ముగ్గురు బాలలకు బుధవారం విద్యాశాఖ ఆర్‌జెడి జి.నాగమణి పరికరాలు పంపిణీ చేశారు. ఐ ఈ కోఆరి నేటర్,సి ఎం ఓ చామంతి నాగేశ్వరరావు, దుర్గా ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొండపల్లి గ్రామంలో ఏడు రోజులు పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గ్రామ పంచాయతీ పరిస రాల్లో,, చెరువు గట్టు దగ్గర మొక్కల్ని నాటారు. కొండపల్లి సర్పంచ్ కొత్త చక్రారావు, సిబ్బంది పాల్గొన్నారు.

డిపిఒ విచారణలో ఉద్రిక్తత

- సచివాలయంలో ఘర్షణకు దిగిన జనసేన, వైసిపి
- పి.వేమవరంలో పోలీస్ పికెట్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పంచాయతీ చేపల చెరువు వేలం నిర్వహణ, ఆదాయం జమలో అవకతవకలు జరుగుతున్నాయన్న ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి విక్టర్ విచారణ నిర్వహిస్తుండగా, వైసిపి గ్రామ మహిళా సర్పంచ్ వర్గీయులు, ఫిర్యాదు చేసిన జనసేన వర్గీయులు ఘర్షణకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఒక దశలో డిపిఒ, డిఎల్‌పిఒ, అధికారులు బయటకు వెళ్లిపోగా రెండు గ్రూపులు ఘర్షణకు దిగి సచివాలయంలో వున్న ఫర్నీచర్, కుర్చీలను చిందర వందర చేశారు. గ్రామానికి చెందిన జనసేన పార్టీకి చెందిన మేడిద విఘ్నేశ్వర నాగబాబు చెరువు అక్రమాలపై విచారణ చేపట్టాలని, అనారోగ్యం బారిన పడకుండా గ్రామస్తులకు రక్షణ కల్పించాలని పలుమార్లు స్పందనలో ఫిర్యాదు చేసి, సమాచార చట్టం ద్వారా దరఖాస్తులు చేసి సమాచారం తీసుకున్నారు. ఈ ఫిర్యాదుపై ఇటీవల కాకినాడ డిఎల్‌పిఒ అమ్మాజీ నిర్వహించిన విచారణ నివేదిక సంతృప్తికరంగా లేదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో, పునర్విచారణకు కలెక్టర్ కృతికా శుక్లా డిపిఒ విక్టర్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం పి.వేమవరం సచివాలయంలో పిర్యాదు దారుడు, గ్రామ సర్పంచ్ ఎలిశెట్టి నూకరత్నం, మాజీ సర్పంచ్ ఎలిశెట్టి భీమన్నదొర, వార్డు సభ్యులను పిలిపించి డిపిఒ విక్టర్ విచారణ ప్రారంభిం చారు. విచారణ జరుగుతుండగా ఫిర్యాదుదారు, సర్పంచ్ వర్గీయులు ఒకరిపై ఒకరు పెద్దగా కేకలు వేసుకుని ఘర్షణకు దిగారు. పరిస్థితి బాగోకపోవడంతో డిఎల్‌పిఒ, డిపిఒ అమ్మాజీ, ఇన్‌చార్జి ఇఒపిఆర్‌డి వై శ్రీహరి, కార్యదర్శి బుల్లియ్యకాపు తదితర సిబ్బంది సచివాలయం నుండి బయటకు వచ్చేశారు. దాంతో ఇరు వర్గాలు సచివాలయం తలుపులు వేసి ఒకరిపై ఒకరు కేకలు వేసుకొంటూ సచివాలయంలో పర్నీచరు, కుర్చీలు ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తతకు దారితీయడంతో పెద్దాపురం సిఐ అబ్దుల్ నబి, తిమ్మాపురం ఎస్ఐ నాగార్జున, సామర్లకోట మహిళా ఎస్ఐ తోట సునీత, సిబ్బంది చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి బుల్లియ్యకాపును వివరణ కోరగా, విచారణలో అరుపులు కేకలు వేసుకోవడంతో తాము బయటకు వచ్చేశామని, లోపల ఏమి జరిగిందో చూడలేదన్నారు. జరిగిన సంఘటనపై కార్యదర్శి, సర్పంచ్‌ను, జనసేనకు చెందిన పిర్యాదుదారులను వేర్వేరుగా ఫిర్యాదులు ఇమ్మని సిఐ అబ్దుల్ నబీ అదేశించారు. గ్రామంలో ఉద్రిక్తతలు ఏర్పడకుండా ఇద్దరు కానిస్టేబుళ్లతో పోలీస్ పికెంటింగ్ నిర్వహిస్తున్నారు.



వివాదంపై సచివాలయంలో విచారణ నిర్వహిస్తున్న పోలీసులు

పి.వేమవరం ఘటనపై జనసేన పిర్యాదు

సామర్లకోట మండలం పి.వేమవరం సచివాలయంలో నెలకొన్న ఘటనపై దాడి ఘటనలో జనసేన కార్యకర్తలకు గాయాలు కావడంతో సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో పెద్దాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు) బుధవారం సాయంత్రం పిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వైసిపి నాయకులపై కేసు నమోదు చేసి దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొంతు రాజేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పిట్టా జానకి రామారావు సామర్లకోట పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, తోట సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు కొండలరావు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండల వైసిపి సీనియర్ నాయకులు ఉప్పంగలకు చెందిన బిళ్ళ కుర్తి కొండలరావు బుధ వారం గుండె పోటుతో మరణిం చారు. ఆయన పార్థివ దేహానికి ఎంఎల్ఎ పొన్నాడ వెంటకట సతీస్ కుమార్, ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ , వేగేశ్న భాస్కర రాజు, సర్పంచ్ శాకా శంకరుడు, కాశిలక్ష్మణ స్వామి, గుత్తుల శ్రీనివాస్, దవులూరి శ్రీరామమూర్తి, టిళ్ళపూడి నాగేశ్వరరావు. ముట్టపర్తి శ్రీనివాస్,ఉపసర్పంచ్ ముడికి సూజాత,పంపన సూరిబాబు నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



కొండలరావు (ఫైల్)

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-కొత్తపేట

జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలుంటే సంబంధిత అధికారులు అడిగి తెలుసుకోవాని వాటి పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి కొత్తపేట సూచించారు. బుధవారం కొత్తపేట పంచాయతీ గ్రామ సచివాలయం-5 పరిధిలో 5వ రోజు గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు జరిగిన అభివద్ధి కార్యక్రమాలను వివరించారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమా దేవి, ఎంపిపి మార్గాన గంగాధర్, గొల్లపల్లి డేవిడ్ రాజు, ముత్యాల వీరభద్రరావు, సర్పంచ్ రెడ్డి చంటి, అధికారులు, నాయకులు,తదితరులు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ చిర్ల

నిరుపయోగంగా వాటర్ కూలర్

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నగరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వాటర్ కూలర్ నిరుప యోగంగా ఉంది. పంచాయతీ సచి వాలయానికి వివిధ పనులపై వచ్చేవారికి తాగునీరు లేక దాహార్తితో అవస్థలు పడుచున్నారు. ప్రతి పంచాయతీ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయమని ఆదేశాలున్నా పంచా యతీ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయలేని దుస్థితి నెలకొంది. 216వ జాతీయ రహదారిలో ప్రయాణించే వారు గతంలో పంచాయతీ కూలర్ వద్ద చల్లని నీరు తాగి సేదతీరే వారు. కూలర్ నిరుపయోగంగా ఉండడంతో దాహార్తికి అలమటిస్తున్నారు.



నగరం పంచాయతీవద్దవాటర్ కూలర్

రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల సప్త గోదావరి అభివృద్ధి పనులు రూ.50లక్షలతో ప్రారంభించనున్నారు. భీమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇక్కడ గల సప్తగోదావరిలో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. గత పుష్కరాలు సమయం లో సప్త గోదావరి అభివృద్ధి పనులు జరిగాయి. అప్పటి నుంచి సప్త గోదావరిలో మట్టి తీయలేదు. ప్రస్తుతం పురావస్తు శాఖ సప్త గోదావరి నది అభివద్ధికి రూ.50లక్షలు మంజూరు చేసిందని ఆలయ ఇఒ పి.తారకేశ్వర రావు 'ప్రజాశక్తి'కి తెలియజేశారు. ఇప్పటికే చెరువులో నీరు తొలగించామన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తారని ఆయన వివరించారు**నికరించ నున్న**



ద్రాక్షారామలోని సప్త గోదావరి చెరువు

రోస్టర్ పద్ధతిలో 'డిఎస్‌సి 98' పోస్టులు భర్తీ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

డిఎస్‌సి 98 ఉపాధ్యాయ పోస్టులను రోస్టర్ పద్ధతిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తూ చేపట్టాలని ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఎస్16 ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అమలాపురం బుద్ధ విహార నందు బుధవారం సమావేశం నిర్వహించారు. . ఆ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు బత్తుల నకులరాజు, జిల్లాప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు మాట్లాడుతూ మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడితే సామాజిక న్యాయం ఎలా అవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని అనుసరించి 98 డిఎస్‌సి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో నిరసన కార్యాచరణకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాధనాల సత్యనారాయణ, నేరేడుమిల్లి సత్యనారాయణ, బత్తుల రమేష్ బాబు, గెడ్డం ప్రదీప్, మంగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్, సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొత్తపేట

మోడేకుర్రు గ్రామం నందు మండల పరిషత్ నిధుల నుంచి మంజూరైన సుమారు రూ.5 లక్షల నిధులతో డ్రెయిన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి మార్గాన గంగాధర్, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి బుధవారం శంకుస్థాపన చేశారు అనంతరం ఎంపిపి స్కూల్ నందు జగనన్న గోరు ముద్ద పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సభ్యురాలు, ఎంపిపి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. అనంతరం భోజనల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.